తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

శనివారం

13 డిసెంబర్ 2024

పేజీలు : 08

Follow :




## సంతను సౌకర్యంగా మార్చండి



**న్యాల్‌కల్, డిసెంబర్ 13, (జనంసాక్షి) :** మండల కేంద్రమైన న్యాల్ కల్ లోని కూరగాయల సంత ఇటు వ్యాపారులకు అటు కొనుగోలు దారులకు పూర్తిగా అసౌకర్యంగా మారిందని, సంతను సౌకర్యవంతంగా మార్చాలని కోరుతూ స్థానిక యువకులు శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి శ్రీ హనుమాన్ మందిరం ప్రధాన రోడ్డుపై కొందరు తాత్కాలిక షెడ్లు, రాళ్లను వేయడంతో పాదాచారులు, ప్రయాణికుల రాకపోకలకు పెను ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ప్రతి బుధవారం జరిగే కూరగాయల సంతకు స్థానికులతో పాటు సమీప గ్రామాలైన ముంగి, మిర్జాపురి (ఎన్), టేకూర్, తాటిపల్లి, రుక్మాపూర్, హులిగెర, ఇబ్రహీంపూర్, చినగేపల్లి, అత్తునూర్, డప్పుర్, తదితర గ్రామాలకు చెందిన పంట పొలాల్లో కూర గాయలను సాగుచేసిన రైతులు, కొను గోలుదారులు అధిక సంఖ్యలో వచ్చి క్రయ, విక్రయాలు కొనసాగిస్తుంటారు. మండల పంచాయత్ అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని స్థానిక యువకులు నవీన్ కుమార్, బసవరాజ్, సంజీవ్, శ్రీనివాస్, శ్రీకాంత్ కోరారు.

# కళాశాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం

### బీఈడీ కళాశాలలో శౌచాలయాలకు శంకుస్థాపన : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో (జనంసాక్షి) :** కళాశాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ లో గల బిఈడి కళాశాల ఆవరణలో విద్యార్థుల కోసం నూతనంగా నిర్మించనున్న శౌచాలయాలకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలు శౌచాలయ గదులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వారి సమస్యలను అర్థం చేసుకొని మా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరం కలిసి వారికి శౌచాలయాలు ఏర్పాటు చేయుటకై నిధులు సమకూర్చి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని, నియోజకవర్గం లోని ఏ పాఠశాల కానీ, కళాశాలలో కానీ ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాజకీయం అంటేనే సమాజ సేవ చేయడమని ఆనాడే మహాత్మా గాంధీ చెప్పారని, గాంధీ వారసులుగా మేము సమాజ సేవ చేస్తున్నామని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాలనే సంకల్పంతో ఉన్నామని, అందుకు మీ అందరు కూడా చదువులో మంచిగా రాణించి, మహబూబ్ నగర్ ను విద్యలో మొదటి స్థానంలో నిలపాలని ఆయన కోరారు. ఎన్నో సంవత్సరాలుగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగానే వెంటనే పరిష్కరిస్తున్నందుకు విద్యార్థులు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రోజా తిరుమల వెంకటేష్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, రాష్ట్ర బిసి సంఘం అధ్యక్షులు గోనెల శ్రీనివాస్, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, అజ్మత్ అలి, గుండా మనోహర్, శ్రీనివాస్ యాదవ్, శకళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ ముజీబుర్ రహెమాన్, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. 3

# మల్దకల్ తిమ్మప్ప స్వామి జాతరకు భారీ బందోబస్తు

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**గద్వాల నడిగడ్డ (జనంసాక్షి) :** నేటి నుండి ఆదిశిల క్షేత్రం అయిన మల్దకల్ తిమ్మప్ప స్వామి జాతర ఉత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా అందుకు సంబంధించిన జాతర బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మల్దకల్ ను సందర్శించి పరిశీలించారు. అందులో భాగంగా జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన బందోబస్తు స్కీంను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. భక్తుల వాహనాల కోసం ఐజ రోడ్డు, గద్వాల్ రోడ్డు, ఎల్కూర్ రోడ్డు, మధ్యల బండ రోడ్డు లో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. అక్కడ ఇంకా ఏర్పాటు చేయాల్సిన వాటి గురించి తగు సూచనలు చేశారు. దేవాలయ పరిసరాలను, క్యు లైన్ బారికెడ్స్ ను, ఎంట్రీ, ఎక్సిట్ ద్వారాలను, వి ఐ పి ఎంట్రీ ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం స్వామి వారిని పోలీస్ అధికారులతో కలిసి దర్శించుకున్నారు. తరవాత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి జాతర బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కు హాజరై జాతర బందోబస్తు సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జాతరకు సంబందించి భక్తులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక తో బందోబస్తు ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ , 5 రోజుల పాటు రెండు షిఫ్ట్ లు గా ఏర్పాటు చేసిన బందోబస్తు లో ఎవరికి కేటాయించిన ప్రదేశాలలో వారు జాగ్రత్తగా ఉంటూ విధులు నిర్వహించాలని , షిఫ్ట్ టైం పూర్తి అయ్యే వరకు కేటాయించిన ప్రదేశాలలో ఉంటూ భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఎక్కువ సంఖ్యలో భక్తులు, చిన్నారులు వస్తుంటారు అని వారికి గైడ్ చేస్తూ క్యూ లైన్ లలో పంపి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. తెప్పోత్సవం, రథోత్సవం, తో పాటూ మూడు రోజుల పాటు భక్తులు అధికంగా ఉంటారని అందుకు తగ్గట్టు బందోబస్తు ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ అన్నారు. భక్తులకు ఏలాంటి ఆ సౌకర్యాలు కలుగా కుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీస్ అధికారులు, సిబ్బంది పై ఉందని అన్నారు. జాతర బందోబస్తు సందర్భంగా అధికారులకు,సిబ్బందికి వాట్సాప్ గ్రూప్ తయారు చెయ్యడం జరుగుతుందని, సిబ్బందికి కేటాయించిన ప్రదేశాలలో ఏలాంటి సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అందరూ కమిట్మెంట్ తో భాద్యతగా విధులు నిర్వహించి జాతరను విజయవంతంగా భక్తులు ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకునేల చూడాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గద్వాల సీఐ టి శ్రీను, శాంతి నగర్ సీఐ టాటా బాబు, ఎస్సై నందికర్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఈ నెల 16న ప్రజావాణి రద్దు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 16 జరిగే ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.గ్రూప్ -2 పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యం లో అధికారులు పరీక్ష విధులకు హాజరువుతున్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## ఓఎంఆర్ పద్ధతిలో గ్రూప్-2

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డిప్రతినిధి, డిసెంబర్ 13 (జనంసాక్షి):** ఈ నెల 15, 16 తేదీల్లో జరగనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ -2 పరీక్షలను సాఫీగా జరిగేలా అందరూ సమిష్టిగా కృషిచేసి ప్రశాంత వాతావరణము లో విజయవంతంగా పరీక్షలను నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. జిల్లా లో 15218 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్2 పరీక్ష రాస్తున్నారని 8 రూట్లలో వీరి కోసం 41 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పిడబ్ల్యుడి అభ్యర్థుల కోసం ప్రత్యేక వీల్ చైర్స్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రెండు రోజులపాటు ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్ష జరుగు సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, ట్రాఫిక్ వల్ల అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ క్లియర్ చేయాలని పోలీస్ శాఖను, నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు. తగినన్ని ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని టిఎస్ఆర్టిసి ఆర్ఎంకు, కేంద్రాల వద్ద ఏఎన్ఎం, మందులు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినికి, తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్డబ్ల్యూఎస్, మిషిన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు .

# నూతన సాంకేతికతతో రైతు ముంగిటకు మేలు జాతి ఆడదూడలు

## జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్. వెంకటయ్య



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 13 (జనం సాక్షి):** నూతన సాంకేతికతను తక్కువ ఖర్చుతో రైతు ముంగిట్లో చేర్చి 90 శాతం కచ్చితంగా అధిక పాల దిగుబడి సామర్థ్యం గల మేలు జాతి ఆడదూడలు పుట్టించి వాటి ద్వారా రైతులు ఆదాయం పెంపొందించడం పశుసంవర్ధక శాఖ లక్ష్యమని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో పాడి రైతులు తమ పశువుల పెంపకం పోషణ లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య శుక్రవారం జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారం తో వరిగుంతం గ్రామం లో నిర్వహించిన పశువైద్య శిబిరం లో పాల్గొన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ నూతన సాంకేతికతను తక్కువ ఖర్చుతో రైతు ముంగిట్లో చేర్చి 90 శాతం కచ్చితంగా అధిక పాల దిగుబడి సామర్థ్యం గల మేలు జాతి ఆడదూడలు పుట్టించి వాటి ద్వారా రైతులు ఆదాయం పెంపొందించడం, తక్కువ సమ యంలో మేలు జాతి అభివృద్ధి చేయడం లింగ నిర్ధారిత వీర్య నాళిక వినియోగం వలన 90 శాతం కంటే ఎక్కువ మేలు జాతి ఆడ దూడలు పుట్టి మందలో ఆవులు గేదెల సంఖ్య గణనీయంగా పెరిగి రైతులకు పోషణ మరియు లాభసాటి మారు తుంది గేదెల్లో ముర్ర, ఆవుల్లో, సాయి వాల్, గిర్, హెచ్‌ఎఫ్, జెర్సీ సంకరజాతి వీర్య నాళికలు అందు బాటులో ఉన్నాయని ఒక లింగ నిర్ధారణ వీర నాళిక ధర 675 రూ. సబ్సిడీ వాటా రైతు వాటా 250రూ. ఒక పశువు వరుసగా రెండుసార్లు లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేసినప్పటికీ చూలు కట్టకపోతే రైతుకు రెండు సార్లు చెల్లించిన వాటా ధనం 500 తిరిగి రైతు అకౌంట్లో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ జమ చేస్తుంది మొదటి కృత్రిమ గర్భధారణ విఫలమై రెండో కృత్రిమ గర్భధారణ ద్వారా మగ దూడ జన్మిస్తే 250 రూపాయలు తిరిగి రైతుకు జమ చేయబడును. ఈ శిబిరంలో 32 పశువులకు గర్భస్థ పరీక్షలు 18 పశువులకు సాధారణ చికిత్సలు 4 పశువులకు కృత్రిమ గర్భధారణ 41దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఎల్ వీరేశం, కౌడిపల్లి మండల పశు వైద్య అధికారి డాక్టర్ జి.రాజు సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య వెటర్నరీ లైవ్ స్టాక్ అసిస్టెంట్ వేణు గోపాల్, సిబ్బంది మైపాల్, నరేష్ గోపాల మిత్రులు ప్రవీణ్, శ్రీకాంత్ పశు మిత్ర జె.లక్ష్మి మాజీ జెడ్పీటీసి మేఘమాల సంతోష్ కుమార్, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

---

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- 2 కోట్ల 8 లక్షల రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు డిసెంబర్ 13(జనంసాక్షి) :** పేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధి లోని జిన్నారం, గుమ్మడిదల, పటాన్చెరు, రామచంద్రాపురం రెవెన్యూ మండ లాల పరిధిలోని వివిధ గ్రామాలు, వార్డులు, డివిజన్లకు సంబంధించిన 208 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రెండు కోట్ల ఎనిమిది లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జీఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగి స్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అతి త్వరలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కాబోతోందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో పథకం కొనసాగుతుందని తెలి పారు. ఇళ్ల విషయంలో దళారులను ఆశ్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచం ద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, ఆయా మండలాల తహసిల్దార్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సోమిరెడ్డి, పరమేశ్ యాదవ్, లబ్దిదారులు పాల్గొన్నారు.

---

# నేడు జాతీయ లోక్ అదాలత్



- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి లక్ష్మీ శారద

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 13 (జనంసాక్షి):** పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ఈనెల 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. లక్ష్మీ శారద ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ జాతీయ లోక్ అదాలత్ జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈట్టి లోక్ అదాలత్ లో సివిల్, క్రిమినల్ కేసులు, భార్యభర్తల కేసులు, కుటుంబ తగాదాలు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, బ్యాంకు, ఫైనాన్స్ చిట్ఫండ్ కేసులు మరియు ఇతర కెసులలో ప్రజలు మరియు కక్షి దారులు తమ పెండింగ్ లో ఉన్న రాజీ చేసుకునే అవకాశం ఉన్న కేసులలో రాజీ కుదుర్చుకుని కేసులను సత్వరంగా రాజీ కుదుర్చుకోవాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్క రించుకోవాలని అభ్యర్థించారు. లోక్ అదాలత్‌లో ఎక్కువ మొత్తంలో కేసులను రాజీ కుదుర్చుకోవాలని కోరారు.

# మృతుని, కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి



**కోహెడ డిసెంబర్ 13:(జనంసాక్షి)** :మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన పిల్లి రాజు రెండు రోజుల క్రితం మృతిచెందగా వారి కుటుంబాన్ని బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు కొల్ల రాంరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చాడ శ్రీనివాస్ రెడ్డి, కోహెడ సింగిల్ విండో డైరెక్టర్ గుండ తిరుపతి, ఎర్రగుంట పల్లె మాజీ సర్పంచ్ నాగు మల్లయ్య, నాగు రవీందర్, నాగు బాలయ్య, గంండ్ల లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన పరిశీలించిన జిల్లా ఉపాధి కల్పనా అధికారి ప్రియాంక



**మల్దకల్ డిసెంబర్ 13 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక సందర్శించారు. శుక్రవారం మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి సామూహిక భోజనం చేశారు. విద్యార్థులు ఎవరు డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని కోరారు. డ్రాప్ అవుట్ విద్యార్థుల వివరాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, రమణమ్మ, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ



**మల్దకల్ డిసెంబర్ 13(జనంసాక్షి):** మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ తగు బందోబస్తు చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మల్దకల్ శ్రీ స్వయం భూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు అనంతరం స్వామివారి శేష వస్త్రం బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్పి పోలీస్ స్టేషన్ సందర్శించి జాతర ఏర్పాట్ల గురించి సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడారు. జాతరలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏర్పాట్లపై పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సిఐలు టంగు టూరి శ్రీను, టాటా బాబు, ఎస్సైలు, సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మా రెడ్డి, పట్వారి అరవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త పాడేమోసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మాగనూర్ డిసెంబర్ 13, (జనంసాక్షి):** మండలం లోని వడ్వాట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటగారి మారెప్ప (కంట్రోలర్) గత కొన్ని రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురై మరణించారు. శుక్రవారం అంత్యక్రియలు జరిగే విషయాన్ని తెలుసు కొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆయన భౌతకకాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యు లకు మనోధైర్యం కల్పించారు. అనంతరం మారెప్ప పాడె మోసి అంత్య క్రియల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 13 (జనంసాక్షి):** మెదక్ పట్టణంలో గ్రూప్-2పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాలను ఆర్డిఓ రమాదేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్ష సమయం దగ్గర పడుతున్నందున మెదక్ లో 11 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేయడంలో భాగంగా పరిశీలించడం జరిగిందన్నారు. గ్రూప్-2 పరీక్షా కేంద్రాలైన గీతా హైస్కూల్ మెంబోజిపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు, గీతా జెఆర్ కళాశాల, సిద్ధార్థ్ జూనియర్ కళాశాలను తనిఖీ చేశామన్నారు. ఆర్డిఓ వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్వీ రాష్ట్ర నేత



**వనపర్తి, డిసెంబర్ 13, (జనంసాక్షి):** వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన ఎరుకలి మన్నెం అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా నిచ్చారు. ఆ కుటుంబానికి రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ శివ కుమార్, బీఆర్ఎస్ మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండీ.గౌస్, నాయకులు మాసయ్య, రాజు, మునేష్, అచ్యుత్, శివయ్య తదితరులు ఉన్నారు.

## నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ సభ్యుడిగా మహమ్మద్ నసీర్



**బిజినేపల్లి డిసెంబర్13, (జనంసాక్షి)** :నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసింది. బిజినపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ నసీర్ ను మార్కెట్ కమిటీ సభ్యుడిగా నియమించినట్లు వారు తెలిపారు. నజర్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ సభ్యుడిగా నియమించినందుకు గాను పెద్దలు ఎమ్మెల్సీ కూచ కుళ్ళ దామోదర్ రెడ్డికి, ఎమ్మెల్యే కూచకుల్ల రాజేశ్ రెడ్డి కి ఎంపీ డాక్టర్ మల్లు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుమీ ఆశయాలను వమ్ము చేయకుండా రైతులకు సేవ చేసి కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి తనకు పదవి ఇచ్చిన పెద్దలకు మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు.

## వివాహ వేడుకకు హజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**హెడ్ కానిస్టేబుల్ జయన్న కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే**

**జోగులాంబ గద్వాల జిల్లా, డిసెంబర్13,(జనంసాక్షి):** అలంపూర్ నియోజ కవర్గంలోని ఇటిక్యాల మండల పరిధిలోని షాబాద్ గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ జయన్న కుమారుడు వినయ్ కుమార్ వెడ్స్ సంధ్య రాణిల వివాహ వేడుకకు గద్వాల్ జిల్లా కేంద్రంలో బృందావనం ఫంక్ష న్‌లో హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదిం చారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై నిందలు వేస్తే సహించం



- **బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్**

**పెబ్బేరు డిసెంబర్ 13 (జనంసాక్షి)** :పెబ్బేర్ రోడ్డు విస్తరణ పనుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఆరోపించారు. శుక్రవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, మాట్లాడుతూ, పెబ్బేర్ పట్టణంలోని వనపర్తి రోడ్డు మరి దారుణంగా మారిందని, విమర్శించారు. మున్సిపల్ పాలకవర్గం సమస్యను పరిష్కరించే దిశగా ఆలోచన లేకుండా స్థానిక ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం సహించరాని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో చేయకుండా అడ్డుకున్నది ఎవరని ఆరోపించారు. పాలకవర్గానికి మరో 45 రోజులు గడువు మాత్రమే ఉందని, ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. నిధులు ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించింది టీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. ఇకముందు ప్రెస్మీట్లో పరిమితం కాకుండా బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. 90 శాతం ఇళ్లను కూల్చిన వాళ్ళు 5 శాతం ఎందుకు కూల్చలేదని, రాజకీయ పబ్బం గడుపుకోవడానికే అని ప్రజలు గమనిస్తున్నారని దుయ్యబట్టారు. యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రంజిత్ కుమార్ మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఎల్ల స్వామి, మాట్లాడారు. వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కొంతం దయాకర్ రెడ్డి, గౌని యుగంధర్ రెడ్డి, గంధం రాజశేఖర్, సత్య నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, డైరెక్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులర్ చేసేంత వరకు పోరాటం

- రెండవరోజుకు చేరుకున్న సర్వశిక్ష ఉద్యోగుల సమ్మె
- పిఆర్‌టియు, తపస్ సంఘీభావం



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** తమను రెగ్యులర్ చేసేంతవరకు పోరాటం చేస్తామని సర్వశిక్షా ఉద్యోగ సంఘం నాయకులు స్పష్టం చేశారు. సర్వశిక్షాలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలంటు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో సమ్మె శుక్రవారం రెండవరోజు కు చేరుకుంది. నేడు ఉద్యోగులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండంసమర్పించారు. జిల్లా విద్యాధికారి కార్యాలయానికి చేరుకొని అక్కడ అధికారులకు మెమోరాండంసమర్పించారు. దీక్ష శిబిరంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు పిఆర్టీయూ జిల్లా అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, తపాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహా సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా తపాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహా మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరే కోర్కెలు గొంతెమ్మ కోర్కెలు కావని కావున ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రెగ్యులరైజ్ చేయాలని అంతవరకూ పేస్కేలు చెల్లించాలనికోరారు.తదుపరి పిఆర్టియూ జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ లో వివిధ పేర్లతో గురుకులాలు, కెజిబివిల పేర్లతో నడుస్తున్న ఇవన్నీ విద్యాశాఖ పరిధిలోకి వస్తాయి అని సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు అలాగే పాఠశాలలో పనిచేసే టీచర్లను కెజిబివి లకు పంపే ప్రయత్నం చేస్తున్నారనీ దానిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. దీనిద్వారా పాఠశాలలో విద్యా వ్యవస్థ కుంటుపడుతుంది అని అన్నారు, ప్రభుత్వం బేషరతుగా సమగ్ర శిక్షా ఉద్యోగులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్ల ను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, తపాస్ నారాయణపేట మండల అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి,పిఆర్టియూ మండల అధ్యక్షులు రఘువీర్, టిపిటిఫ్ జిల్లా కార్యదర్శిరెడ్డప్ప,సమగ్ర శిక్ష ఉద్యోగులు గౌరమ్మ, గంగమ్మ, విజయ, శాలిని, ఎల్లాగౌడ్, మహిపాల్, రాజశేఖర్, రాజు, అల్తాఫ్, శివకుమార్, శశికాంత్ రెడ్డి, రాజేష్, మధు, రవి, అనిత, జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భారత ఖ్యాతిని గగనానికి చేర్చిన గుకేష్

- **మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత విజయం సాధించి క్రీడల్లో అత్యంత పిన్న వయస్కుడైన ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన డి గుకేష్ భారత జాతిని గగనానికి చేర్చాడని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెస్ లో ప్రపంచ విజేతగా నిలిచిన గుకేశ్ కు అభినందనలు తెలిపారు. ఈ విజయం మన దేశానికి ఎనలేని గర్వం అని, మీ దృఢ సంకల్పం, ప్రతిభ యువతను క్రీడలను కొనసాగించడానికి, దేశానికి కీర్తిని తీసుకురావడానికి స్ఫూర్తినిస్తుందనీ అన్నారు. గుకేష్ ను యువత ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించి దేశ కీర్తిని పెంచాలని కోరారు.

## మిత్రుడి తల్లి పాడె మోసిన మాజీ మంత్రి



**వనపర్తి, డిసెంబర్ 13 (జనంసాక్షి):** పాన్‌గల్ మండలం దొండా యపల్లి గ్రామానికి చెందిన పోతుల సుధాకర్ రెడ్డి మాతృ మూర్తి తారకమ్మ శుక్రవారం మృతి మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దొండా యపల్లికి వెళ్ళి మృతురాలి పార్థివ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. తన చిన్న నాటి స్నేహితుడి తల్లియైన మృతురాలి పాడెను మోసి మాజీ మంత్రి సంఘీభావం తెలిపారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ జిల్లా ఎస్.టి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి



**పెబ్బేరు డిసెంబర్ 13, (జనంసాక్షి):** పెబ్బేరు పుర పరిధిలో జరిగిన శుభకార్యాలలో శుక్రవారం వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. జర్నలిస్టు కాలనీలో సీనియర్ జర్నలిస్ట్ మోహనా చారి గృహప్రవేశం లో పాల్గొని కాలనీలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని మానాచారి దంపతులు శాలువతో సన్మానించారు. ఈ ఆదివారం జరిగే వార్షిక అయ్యప్ప మహాపడి పూజకు హాజరుకావాలని గురుస్వాములు మేకల ఎల్లయ్య బాలవర్ధన్ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని పత్రిక ఇచ్చి ప్రత్యేకంగా ఆహ్వానించారు. అదేవిధంగా, మూడో వార్డు కౌన్సిలర్ పార్వతీ మహేందర్ గౌడ్ నూతన భవనంలో ఏర్పాటుచేసిన బెంగళూరు బేకరీ స్వీట్ హౌస్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, శ్రీరంగాపురం సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు కౌన్సిలర్ ఎల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి మండల అధ్యక్షులు వనం రాములు, మాజీ జడ్పీటీసి పెద్దింటి వెంకటేష్, హరి శంకర్ నాయుడు, వి వెంకటన్న గౌడ్, వడ్డే రమేష్, వెంకటయ్య నాయుడు శివశంకర్ గౌడ్,మధు తదితరులు పాల్గొన్నారు.

# ధరూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు





**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 13 (జనంసాక్షి):** పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలలో జరిగే నేరాలకు సంబంధించిన సమచారం ముందస్తుగా సేకరించి నియంత్రించగలగాలి అని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పి టి శ్రీనివాస రావు అధికారులను, సిబ్బందినీ ఆదేశించారు. వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ డి.ఎస్పి సత్య నారాయణ తో కలిసి ధరూర్ పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్ రికార్డ్స్‌ను, పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణ పరిసరాలను, ఆయా విభాగాల గదులను పరిశీలించారు. 5ఎస్ ఇంప్లిమెంటేషన్ కు సంబంధించి ఎవరికి కేటాయించి వాటిని వారు శుభ్రంగా ఉంచు కోవాలని అన్నారు. ఆయా కేసులలో పట్టుబడిన వాహానాలను కోర్టు అనుమతితో రిలీజ్ చెయ్యాలని ఎస్సై షకూర్ కు సూచించారు. అనంతరం పోలీసు అధికారులు సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని,అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఎవరికీ కేటాయించిన విధులు వారు బాధ్యతా నిర్వహించాలని, సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు, సిసీటిఎన్ఎస్ ప్రతి ఫైల్ ను ఏ రోజుకు ఆ రోజు అప్డేట్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. యఫ్.ఐ. అర్‌లను, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్‌లో ప్రతి రోజు ఎంటర్ చేయలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇంస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలలో జరిగే నేరాలకు సంబంధించిన సమచారం ముందస్తుగా సేకరించి నియంత్రించగలగాలి అని ,నేరం జరిగాక ఛేదించే కన్న నేరాలు జరగకుండా ముందస్తుగా గుర్తించి నేరాలు జరుగకుండ చూసుకోవాలని అన్నారు. సైబర్ నేరాల గురించి, మాదక ద్రవ్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. పాత కొత్త నేరస్థుల పై నిఘా ఉంచాలని, గ్రామాలలో జరిగే నేరాలను ముందస్తుగా పసి గట్టి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి మరిన్ని మొక్కలను నాటి సంరక్షించాలని ఎస్పైనీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి. ఎస్పి. సత్య నారాయణ, గద్వాల సీఐ టి. శ్రీనివాస్, ఎస్సై అబ్దుల్ షకూర్, సిబ్బంది పాల్గొన్నారు.

# మండల విద్యార్థి క్రీడాకారులకు డ్రెసుల (స్పోర్ట్స్ డ్రెస్ కోడ్) కోసం విరాళం

- కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి

**శ్రీరంగాపూర్ డిసెంబర్ 13 (జనంసాక్షి):** ఇటీవల గ్రామ స్థాయి నుండి మండల పరిధి వరకు మండల స్థాయి సీఎం కప్‌ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.ఇట్టి పోటీలలో చురుకుగా ఆడి ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచినవారికి ప్రశంస పత్రాలు ఇచ్చి జిల్లా స్థాయి సీఎం కప్ ఎన్నిక చేయడం జరిగింది. ఇట్టి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనేవిద్యార్థులకు డ్రెస్ కోడ్ (ఏకరూప దుస్తులు) ఉంటే బాగుంటుంది అని అట్టి ఖర్చులు శ్రీరంగాపురం మండల నాయకులు ముందుకు వచ్చి భరించ వలసిందిగా మండల క్రీడాలా కమిటీ విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇట్టి విజ్ఞప్తి మేరకు మండల కాంగ్రెస్ నాయకులు మండల క్రీడలా కమిటీ సభ్యులు ఎంపీడీవో రవినారాయణ, కాంప్లెక్స్ హెడమాస్టర్ విష్ణువర్ధన్ రెడ్డిమరియు ఎంపీ ఓరాజు గార్లనుకలిసి అట్టి డ్రెస్ కోడ్ (ఏకరూప దుస్తువులు) కావలసిన ఖర్చుల నిమిత్తం వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారితరపున మేఘన్న బలగం శ్రీరంగాపురం మండలం పేరున? 20000/-(ఇరవై వేల రూపాయలు) మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి శేరుపల్లి కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటయ్య యాదవ్,వెంకటాపూర్ యూత్ నాయకులు విజేయ్ కుమార్ కలిసి అందివ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంను ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన గ్రామీణ



ప్రాంతాల విద్యార్థులకుక్రీడల పట్ల ఆశక్తి పెంపొందించి జాతీయ అంతర్జాతీయ క్రీడల్లోకూడ పాల్గొని రానిచ్చే విదంగా తయారు చేయడం కోసం ప్రభుత్వం ముందుకు వెళుతుంది అని పేర్కొన్నారు. అలాగే ఎంపీడీవోరవినారాయణ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ విష్ణు వర్ధన్ రెడ్డిమరియు ఎం పి ఓరాజు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల మీరు చూపించిన బాధ్యత, అలాగే ప్రేమతో మీరు అందించిన చేయూత చాలా గొప్పది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న శేరుపల్లి కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటయ్య యాదవ్ కంబాలాపూర్ కాంగ్రెస్ నాయకులు, కృష్ణయ్యనాయుడు, పాల్గొనడం జరిగింది.

# నూతన ఆవిష్కరణలతో సమస్యలకు పరిష్కారం

- విద్యార్థుల కృషి అభినందనీయం
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి):** జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు చాలా అద్భుతంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఫాతిమా విద్యాలయంలో జరుగుతున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ప్రదర్శించిన ప్రయోగాలను నిశితంగా పరిశీలించడంతోపాటు ప్రయోగాల ప్రాధాన్యతను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనలు తనను అమితంగా ఆకర్షించాయని, పరిసరాల్లో ఉత్పన్నమయ్యే పలు సమస్యలకు నూతన ఆవిష్కరణల ద్వారా పరిష్కారాన్ని చూపించడం ప్రశంసనీయమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రకృతి విపత్తుల్లో సెన్సార్‌ల ద్వారా అప్రమత్తమయ్యే ప్రయోగాలు, అగ్ని ప్రమాదాల నివారణ, శుద్ధమైన నీటిని అందించడానికి పరిష్కార మార్గాలు, వర్మి కంపోస్టు తయారీ వంటి పలు ప్రయోగాలు ఎంతో ఉపయుక్తమని కలెక్టర్ అన్నారు. రైతులకు ఉపయోగపడే ఆవిష్కరణలు కూడా వైజ్ఞానిక ప్రదర్శనలో ఏర్పాటు చేశారని వాటి వల్ల రైతులకు ఎంత మేలు జరుగుతుందన్నారు. చిన్నపిల్లల్లోనే ఆలోచనలు ఎక్కువగా ఉంటాయని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, పాఠశాల స్థాయిలో ప్రయోగాత్మక బోధనలకు శ్రీకారం చుట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇంతవరకే గుర్తింపు పొందారని వారి ప్రేరణతో మరింత మంది విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, సైన్స్ అధికారి శ్రీనివాసులు, సీఎంఓ బాలు యాదవ్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, విద్యాశాఖ పర్యవేక్షకులు శంభుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలి




**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 13 (జనంసాక్షి):** జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడానికి సమన్వయంతో వ్యవహరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం నందు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులకు అందరికీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎం నగేష్ హాజరై జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈనెల 17వ తేదీన ప్రారంభించే జిల్లా స్థాయి వాలీబాల్ మరియు కబడ్డీ పోటీలను ఉద్దేశించి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు అంతే కాకుండా క్రీడాకారులకు మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. క్రీడాకారులందరూ ఈనెల 17 తేదీన ఉదయం 8:00 గంటలకల్లా హాజరయ్యే విధంగా చూడాలని అన్ని మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు. వ్యాయామ ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణానికి ఉదయం 7:00 గంటలకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు, పిడిలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు



**చిన్నశంకరంపేట: డిసెంబర్ 14, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అర్హులకు ఇందిరమ్మ ఇల్లు యాప్‌లో వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు.శుక్రవారం చిన్నశంకరంపేట మండల పరిధిలో మాందాపూర్ గ్రామంలో కొన్నసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే. యాప్ వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే అత్యంత పారదర్శకంగా కొనసాగుతుందని, విడతల వారీగా ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పారు. శిథిలావస్థకు చేరిన, పురాతన ఇళ్లలో నివాసముంటున్న వారు కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు వస్తే వారి వివరాలను సైతం యాప్లో పొందుపర్చాలని సూచించారు. ఇప్పటి వరకు ఎంతమంది వివరాలు సేకరించారు. ఆన్లైన్లో ఎన్ని అప్లోడ్ చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేగవంతంఅయ్యేందుకు. కలెక్టర్ వెంట మండల అభివృద్ధి అధికారి దామోదర్, పాల్గొన్నారు.

# దరిపల్లి పాఠశాలలో మాక్ అసెంబ్లీ



**చిన్నశంకరంపేట: డిసెంబర్13, (జనంసాక్షి):** చిన్న శంకర్పేట మండలం దరి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాలలో నిర్వహించారు. ముఖ్యమంత్రిగా వైష్ణవి, స్పీకర్గా అఖిల, ఉపముఖ్యమంత్రిగా సంజన, మంత్రులుగా మహేష్, శ్రావణి, స్వాతి, శ్రావ్య, వినయ్, వ్యవహరించారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని యువతకు నిరుద్యోగ అవకాశాలు కల్పించాలని మార్క్ అసెంబ్లీలో మంతులు ప్రకటించారు. మాక్ అసెంబ్లీ విద్యార్థులు నిర్వహించడం పట్ల ప్రధానోపాధ్యాయులు హర్షం చేశారు.

## ఘనంగా దత్తజయంతి ఉత్సవాలు ప్రారంభం



ఝరాసంగం, డిసెంబర్ 13 (జనంసాక్షి): మండల పరిధిలోని బర్దీపూర్‌లో గల దత్తగిరి ఆశ్రమంలో శుక్రవారం దత్తయజ్ఞ పూజలు ఉత్సవాల్లో భాగంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్ర భాత సేవలు, నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణాట కతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్య లో తరలి వచ్చి యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 21 యజ్ఞ గుండా లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖమణి అవధూతగిరి మహారాజ్, బావి పీఠాధిపతి డాక్టర్ సిద్ధయ్య స్వామిలు మాట్లాడుతూ లోకకళ్యాణార్థం హోమ కార్యక్రమాలు చేపడుతున్న మన్నారు. దత్తజయంతి ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఆశ్రమానికి వచ్చిన భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చెపట్టారు. అనంతరం ఆశ్రమ ఆవరణలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## జిన్నింగ్ మిల్‌ని తనిఖీ చేసిన ఓఎస్డి



మునిపల్లి,డిసెంబర్ 13(జనంసాక్షి): మండలంలోని మేళాసంగం శివారులో గల జిన్నింగ్ మిల్ ని ఓఎస్డి అమర్ నాథ్ రెడ్డి, వరంగల్ జిఎం అర్జున్ దావేలు తనిఖీ చేశారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడుతున్న ఇక్కట్లను ఏఎంసి చైర్మన్ సుధాకర్ రెడ్డి వారికి వివరించారు. పత్తి కొనుగోలులో బిబిఐ స్పెషల్ మోడ్ కొనసాగించాలని, రైతు పండించిన పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. ఎఎంసి డైరెక్టర్ మహేష్ కురుమ, వరుణ్, రఘువీర్, తేజ, సంతోష్, ఖలీంపాషా తదితరులు వున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఝరాసంగం, డిసెంబర్ 13(జనంసాక్షి): మండల కేంద్రమైన ఝరాసంగంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయం త్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుం దని విద్యుత్ శాఖ ఏఈ సరళ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు నిర్వహించడం జరుగుతుం దని, దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని మనవి చేసారు.

## సిఎం కప్ క్రీడలలో జిల్లా స్థాయికి ఎంపికైన ఖమ్మంపల్లి విద్యార్థులు




మునిపల్లి,డిసెంబర్ 13(జనంసాక్షి): సిఎం కప్ క్రీడలలో భాగంగా మునిపల్లి మండలం లింగంపల్లిలో జరిగిన క్రీడా పోటీలల్లో ఖమ్మంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మెహరాజ్, లత తొమ్మిదో తరగతి చదువుతున్న సిరి చందనతో పాటు విద్యార్థినీ విద్యార్థులు వివిధ క్రీడలలో ప్రతిభను చూపారు. వీరు జిల్లా స్థాయికి ఎంపికైనందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు సురేందర్ ఉపాధ్యాయులు వినోద్, హేమలత, ప్రవీణ, సుధాకర్, రాజారావు, అనిత, ఆనంద్ రాజ్, పద్మమ్మ అభినందనలు తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

మక్తల్, డిసెంబర్ 13 (జనంసాక్షి) మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం సందర్భంగా పట్టణం లోని బ్రాహ్మణవాడలో గల ఉత్తరాది మఠంలో పంచోపచార పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్తరాది మఠం నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాలను భాజ భజంత్రీలు, భజనలతో పల్లకిలో పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయం వద్ద ఉత్సవ మూర్తులకు ప్రధాన అర్చకులు పి ప్రాణేశా చారి



ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు పి. ప్రాణేశాచారి ధ్వజా రోహణం చేసి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ గావించి స్వామి వారికి విశేష పూజలు అర్చన, అభిషేకాలు, అలంక రణ చేశారు. సాయంత్రం స్వామివారికి గజవా హన సేవ నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్స వాలకు అంకురార్పణలో భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మ మాన్వి రామారావు, ఉత్తరాది మఠం వ్యవస్థా పకులు యోగేష్ చారి, అర్చకులు ప్రాణేశాచారి, శ్యామ్ సుందర్ జోషి, అరవింద చారి, ఆలయ మేనేజర్ శ్యాంసుదరాచారి తో పాటు రాఘవేంద్ర ఆచార్య, వాది రాజు, విజయేంద్ర చారి, కరణం గోవిందరావు, సురేంద్ర చారి, గురు రాజారావు, మఠమ్ కిష్టాచారి, అశోక్ గౌడ్, భీమ్ రెడ్డి భజన మండలి భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) :జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీలోని పాత పాలమూరు ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజా పాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా దరఖాస్తు దారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోందని, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారని, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు. ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్



చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు గృహ నిర్మాణ డి. ఈ. విజయ్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తడి పొడి చెత్తను వేరువేరుగా అందించాలి



- 16 వార్డుల్లో ఇంటింటికి తడి పొడి చెత్త బుట్టలను పంపిణీ
- మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్

సదాశివపేట డిసెంబర్ 13(జనంసాక్షి): తడి పొడి చెత్తను వేరువేరుగా వేసేలా ప్రజలను చైతన్యం చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ అధికారులతో కలిసి పట్టణంలోని 16 వార్డ్ లో ఇంటింటికి తడి పొడి చెత్త బట్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలందరూ తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి మున్సిపల్ వాహ నాలకు అందించాలని కోరారు. మున్సిపల్ అధికారులు, నాయకులు కొత్త గొల్ల సోమ్ శేఖర్, సురేందర్ రెడ్డి, ఆర్పి, మహిళ గ్రూప్ సభ్యులు, వార్డ్ మహిళలు పాల్గొన్నారు.

## సీసిఐ ఓఎస్‌డీ ఏఎంసి చైర్మన్ సన్మానం



సంగారెడ్డి, డిసెంబర్ 13(జనంసాక్షి) : రాయికోడ్ క్లస్టర్ లో గల సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలని, తనిఖీ చేయడానికి తెలంగాణ సీసీఐ ఓఎస్‌డీ అమర్నాథ్ రెడ్డి వచ్చిన సందర్భంగా రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతుడు సుధాకర్ రెడ్డి శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా రాయికోడు క్లస్టర్ కొనుగోళ్లకు సంబంధిం చిన సమాచారాన్ని ఓఎస్డికి వివరించారు. కార్యక్రమంలో ఎఎంసీ డైరెక్టర్ మహేష్ కురుమ పాల్గొన్నారు.

# నేడు నర్సాపూర్‌లో మంత్రి కొండ సురేఖ పర్యటన

- నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి

మెదక్ జిల్లా బ్యూరో , డిసెంబర్ 13(జనంసాక్షి): జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో శనివారం అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు కొండ సురేఖ పర్యటించనున్నట్లు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తెలిపారు. ఉదయం 10:00 గంటలకు నర్సాపూర్‌లోని అర్బన్ పార్క్‌ను సందర్శిస్తారని అనంతరం 12:00 గంటలకు హత్నూర మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాయ్స్ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారని తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబం ధ సం ఘాల నాయ కులు, కార్యకర్తలు ఉద యం 9:30 గంటలకు అర్బన్ పార్క్ వద్దకు చేరుకోవాలని తెలిపారు.



# నూతన కోర్టు భవన సముదాయం గద్వాల టౌన్‌లో నిర్మించాలి

**ప్రజా సంఘాల నాయకులు డిమాండ్.**

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** గద్వాలలోని కోర్టు కొరకు నిర్మించాల్సిన నూతన భవన సముదాయం కోసం పట్టణానికి సుదూరంగా ఉండే పూడూరు శివారు కు చెందిన అనంతపురం గ్రామ గుట్టల వెనుక నిర్మించాడానికి ఉత్తర్వులు వచ్చాయని అలా కాకుండా నూతన కోర్టు భవన సముదాయం గద్వాల టౌన్‌లోనే నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ల సంఘం గద్వాల జిల్లా అధ్యక్షుడు ఎండి అబ్దుల్ బాబు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర ప్రభాకర్, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎండి. కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులందరూ నూతన కోర్టు సముదాయాల నిర్మాణం అంశం పై సుధీర్ఘంగా చర్చించిన అనంతరం కక్షి దారులకూ, స్థానికులతో పాటు, కోర్టుకు వివిధ పనులపై సుదూర ప్రాంతాలనుండి వచ్చే ఎన్నో గ్రామాల ప్రజలకు ఏమాత్రం సౌకర్యవంతంగా లేని పూడూరు శివారు నిర్మానుష్య ప్రాంతంలో నిర్మించడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతపురం గుట్టల వెనుక



కోర్టు సముదాయ భవనాల నిర్మాణ నిర్ణయాన్ని విరమించుకోవాలని,కోర్టు సముదాయ నూతన భవనాల నిర్మాణం లో ప్రజల, కాక్షిదారుల సౌకర్యవంతమైన ప్రయోజనాలకే మొదటి ప్రాముఖ్యత నివ్వాలని, కక్షిదారులకూ, కోర్టుకు సున యాసంగా వచ్చిపోయే సులభ రవాణా సౌకర్యాలు ఉండేట్లు చూడాలని, కోర్టుకు వచ్చే కక్షిదారుల భద్రత, రక్షణలు అతిముఖ్యమైనవిగా జాగ్రత్తలు తీసుకోవాలని,పై ప్రాముఖ్యతల దృష్ట్యా ఈ ఎంపిక చేయబడ్డ పూడూరు శివారు ప్రాంతం నూతన కోర్టు భవనాల నిర్మాణానికి ఏమాత్రం తగదని, ఇప్పటికే కలెక్టరు భవనమూ, ఎస్పీ భవనమూ నిర్మాణం జరిగిన సమీకృత భవన సముదాయాల దగ్గరే అందుబాటులో ఉన్న 12 ఎకరాల స్థలంలోకాని ఇప్పుడున్న కోర్టుపక్కల ఆర్డీవో ఆఫీసువెనక భాగంలో నిర్మించి ఈ కోర్టు నుంచి ఆకోర్టుకు వే మార్గం రోడ్డుపైన వంతెననిర్మించాలని డిమాండ్ చేస్తూ, నూతన కోర్టు భవనాలు నిర్మిస్తే రెవెన్యూ, పోలీసు, జుడీషియరీ వ్యవస్థల సేవలన్నీ ప్రజలకు వొకే చోట లభ్యమయ్యే సావకాశం కలుగుతుందనీ, గద్వాల పట్టణం లో కలెక్టరేట్ ఆవరణలో అందుబాటులో ఉన్న 12 ఎకరాల స్థలంలోనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ, దీనికి భిన్నంగా సౌకర్యాంఏమాత్రం లేని, పట్టణానికి సుదూర ప్రాంతంలో నిర్మాణాలకు పూనుకుంటే వివిధ గ్రామాల ప్రజలతో కలిసి ప్రత్యక్ష ఆందోళనలకు పూనుకుంటామని సమావేశం అభిప్రాయ పడిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక, తెలంగాణా ప్రజా ఫ్రంట్, తెలంగాణా. పౌర హక్కుల సంఘం. ప్రభత్వ పెన్షనర్ల సంఘం, బహుజన రాజ్య సమితి, ముస్లిం రిజర్వేషన్ ఫ్రంట్, తెలంగాణా విద్యార్థి సంఘం నాయకులు ఎండీ. ఇక్బాల్ పాషా, డీ. హనుమంతు, కృష్ణయ్య, శంకర ప్రభాకర్, కే. ఎండి సుభాన్, వెంకటేశ్వర్లు,ఎండీ. అబ్దుల్ బాబు, డా. ప్రవీణ్ కుమార్, నాగరాజు, రహ్మతుల్లా, సాదాత్ తదితరులు పాల్గొన్నారు.

# తాగి బండి నడిపిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష

• **దామరగిద్ద ఎస్ఐ రాజు**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన జినిగే వెంకటేష్ అనే వ్యక్తి మద్యం సేవించి బండి నదిపినందుకు జడ్జి రెండు రోజుల శిక్ష విధించినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఈ నెల 11న దామరగిద్ద పోలీసులు వాహనాల తనిఖీల్లో డ్రంక్ డ్రైవ్ నిర్వహిస్తే జి. వెంకటేష్ మద్యం అధికమోతాదులో తాగిండని అతని



పై కేసు నమోదు చేసి శుక్రవారం కోస్గి కోర్టు లో కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎల్లప్ప హాజరు పరచారు. మెజిస్ట్రేట్ ఫర్వీన్ బేగం వెంకటేష్ కి రెండు రోజుల జైలు శిక్ష విధించారనీ తెలిపారు. అతనిని రిమాండ్ తరలించినట్ల తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఒకవేళ నడిపితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్య తీసుకోడం జరుగుతుందని తెలిపారు.

# ఇళ్ల వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలి

• **ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్**

**చారకొండ, డిసెంబరు 13 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కోసం చేపట్టిన మోబైల్ యాప్ లో వారి వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని ఎంపీడీవో ఇసాక్ హుసేన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పాటు మర్రిపల్లి, శిర్సనగండ్ల, శాంతిగుడెం తదితర గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వమించిన ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేసుకొన్న వారి వివరాలను మోబైట్ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు యాప్ లో ఇళ్ల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇళ్ల సర్వేను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు గణేష్, రవిశంకర్, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు అంగోత్ నరేష్



నాయక్, నాయకులు కొండల్, రాజునాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భూత్ కమిటీలు త్వరగా పూర్తి చేయండి

• **బిజేపి జిల్లా నాయకులు రాజేందర్ రెడ్డి**



**ఖిల్లా ఘనపురం 13 డిసెంబర్ (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో స్థానిక బిజేపి పార్టీ భూత్ కమిటీ అధ్యక్షులు బెస్త శివ నివాసంలో ఏర్పాటు చేసిన పార్టీ మండల స్థాయి సమావేశం మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్ అద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సంస్తా గత ఎన్నికల అధికారి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు ,అనంతరం రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో ని భూత్ కమిటీలు క్రియ శీల సభ్యత్వాలపై సమీక్షా నిర్వహించి త్వరగా భూత్ కమిటీ లు పూర్తి చేసుకోవాలని రాబోవు స్థానిక ఎన్నికల్లో ముందు ఉండాలని పార్టీ నుండి బరిలో ఉండే మన అభ్యర్థులకు అన్ని విధాలా మండల నాయకులు కార్యకర్తలు అందరు వెన్నొంటే ఉండాలని అని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మండల ఎన్నికల అధికారి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్, ఎస్. టి. మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్, జిల్లా పంచాయతీ సెల్ కన్వీనర్ విక్రమ్ రెడ్డి, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి శివ శంకర్, జిల్లా కార్యదర్శి ఆశన్న, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, ఎం. రాజు, యువ మోర్చా మండల అధ్యక్షులు గోపి ముదిరాజ్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాంచందర్, ఈశ్వరయ్య, భూత్ అధ్యక్షులు శివ సి.రాజు, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకంలో పౌల్ట్రీ షెడ్‌కు భూమి పూజ



**నంగునూరు డిసెంబర్ 13 (జనంసాక్షి) :** నంగునూరు మండల వెంకటాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం కింద పౌల్ట్రీ షెడ్‌కు భూమి పూజ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు ఈజీఎస్ స్టాఫ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందబోయిన తిరుపతి యాదవ్ కరుణాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి రవీందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



• **స్తంభించిన విద్యా శాఖ కార్యకలాపాలు.**
• **వివిధ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు సంఘీభావం.**

**చిన్నశంకరంపేట డిసెంబర్ 13,(జనంసాక్షి) :** తమ డిమాండ్ల సాధన కోసం సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులు ఐదవ రోజుకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో ఎంఆర్సి, కేజీవీబీ, యుఆర్ఎస్ భవిత సెంటర్లు డీఈఓ ఆఫీస్ ఎస్.టి.డి ఆఫీస్ లో పనిచేసే వివిధ కేటగిరీల ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు విధులు బహిష్కరించి కలెక్టర్ల కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించినట్లు జేఏసీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఈ సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాలు కూడా సమ్మెకు మద్దతు ప్రకటించాయి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెతో ఎంఆర్సిలు డిఈఓ ఆఫీసులో విద్యాశాఖ కార్యకలాపాలు స్తంభించాయి కేజీవీబీ యుఆర్ఎస్ లలో విద్యాబోధనకు ఆటకం కలిగిందని మండిపడ్డారు. తమ డిమాండ్లను తీర్చేంతవరకు సమ్మె కొనసాగిస్తామని జిల్లా అధ్యక్షుడు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అయ్యప్ప స్వామి అందరిని చల్లగా చూడాలి



**తూప్రాన్ డిసెంబర్ 13,(జనంసాక్షి):** హరిహరపుత్ర అయ్యప్ప స్వామి అందరిని చల్లగా చూడాలని ప్రార్థించినట్లు రాష్ట్ర సర్పంచుల పూర్వం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి తెలిపారు. మండలంలోని ఘనపూర్ గ్రామ శివారుల వల్ల ఎంజి గార్డెన్లో అల్లాడి నాగరాజు గుప్త గురుస్వామి 18వ మహా పడిపూజ కన్నుల పండుగగా జరిగింది. మహా పడిపూజ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి అయ్యప్ప గురుస్వాములు అయ్యప్పలు హాజరయ్యారు. స్వామికి అభిషేకం అలంకరణ మహా పడిపూజ భజన కార్యక్రమంలో కన్నుల పండుగగా జరిగాయి. వచ్చిన భక్తులకు ప్రసాదంతో పాటు మహాప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి గురు స్వాములు శ్రీనివాస్ గౌడ్,రూపేష్ వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి యాద గౌడ్, సిద్ది రాములు పాల్గొన్నారు.

# ధర్మగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 13 (జనంసాక్షి):** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలంటూ ఈ నెల 17న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే "ధర్మాగ్రహ దీక్ష" పోస్టర్ను కొల్చారం మండల వనరుల కేంద్రం ఎదుట మండల విద్యాధికారి సత్యనారాయణ రావు చేతులమీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో తపస్ మండల బాధ్యుడు సిద్దు మరియు మం డల, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్స్ పోయాయని ఫిర్యాదు

**మక్తల్ డిసెంబర్ 13 (జనంసాక్షి) :**మక్తల్ పట్టణానికి చెందిన తిరుపతి కుర్మయ్య ఈనెల 3వ తేదీన పని నిమిత్తం నారాయణపేట రోడ్డులో గల బ్యాంకుకు వెళ్లి బయటకు వచ్చి వాహనంలో చూడగా వాహనంలో ఉంచిన తన ఇంటి ఒరిజినల్ పత్రాలు డాక్యుమెంట్ నెంబర్ 1288/2014 కనిపించలేదు. అక్కడ ఇక్కడ వెతికి 6వ తేదీన మక్తల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడిగా రాఘవేంద్ర చారి



**మాగనూరు డిసెంబర్ 13 (జనంసాక్షి):** టీఎస్ యుటిఎఫ్ మాగనూరు మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా రాఘవేంద్రచారి, నాగేష్, ఉపాధ్యక్షులుగా మౌనిక, దుబ్బన్న, కోశాధికారిగా శ్రీనివాసులు, మండల కార్యదర్శిగా జమ్మన్న, రామకృష్ణ చారి అనిత ,విజయలక్ష్మి శంకర్, గోపాల్, హుస్సేన్ సాబ్, నరసింహులు సోషల్ మీడియా కన్వీనర్ గా రవికుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా శంకర్ తదితరులను ఎన్నుకున్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు వేణుగోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి జిల్లా కార్యదర్శి రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండే టీఎస్ యుటిఎఫ్ సంఘాన్ని ఉపాధ్యాయులు అందరూ బలపరచాలని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**చారకొండ, డిసెంబర్ 13 (జనంసాక్షి):** కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో భరోసానిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు శుక్రవారం కల్వకుర్తిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జూపల్లి గ్రామానికి చెందిన కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు పార్వతమ్మ, ఆలేటి కలమ్మ, చింతకుంట్ల సుగుణమ్మ, దొడ్ల సాలెమ్మ, గారికి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాలాది బాలరాజు, నాయకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఆంజనేయ స్వాముల ఇరుముడి



• మద్దిమడుగు ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్తున్న మాలదారులు

**చారకొండ, డిసెంబర్ 13 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి మాలదారులు ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మాలదారులు 41 రోజుల పాటు నియమ నిష్టలతో దీక్ష చేపట్టారు. మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం గురుస్వామి పిల్లి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో తొమ్మిది మంది మాలదారులు ఇరుముడి కట్టుకొని మద్దిమడుగు ఆంజనేయ స్వామి దర్శనానికి బయలుదేరారు. మండల కేంద్రానికి చెందిన గుండె పార్వతమ్మ, వెంకటయ్య గౌడ్ ల దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురు స్వాములు రవి నాయి, నాగేష్ గౌడ్, కొండల్, జీవన్, రమేష్ గౌడ్, మాలదారులు దేవేందర్ గౌడ్, రుత్విక్ నాయి, కొండల్ యాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరం

- సెయింట్ పీటర్స్ పాఠశాలలో సృజనాత్మకత సదస్సు
- చైర్మన్ ఈదర ఆంథోనీ రెడ్డి






**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 13(జనంసాక్షి):** విద్యార్థులను ప్రాథమిక స్థాయి నుంచే తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సెయింట్ పీటర్స్ పాఠశాల చైర్మన్ ఆథోనీ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి లోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో విద్యార్థుల సృజనాత్మకత సదస్సు ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఎంతో చక్కగా అద్భుతంగా వివిధ రకాలైన అందమైన చిత్రాలతో కనువిందు చేసే ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆంథోనీస్ విద్యాసంస్థల చైర్మన్ ఈదర ఆంథోనీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రాథమిక స్థాయి నుంచి ప్రోత్సహించి వారి ఎదుగుదలకు ప్రయత్నించాల్సిన అవసరం తల్లిదండ్రులపై ఉందన్నారు. పిల్లలను, తల్లిదండ్రులను ఉద్దేశించి "విద్యార్థులు తమ మనసులోని భావాలను చక్కగా వ్యక్తం చేయడానికి ఈ కార్యక్రమం చక్కగా ఉపయోగపడుతుందని, వారిలోని సృజనాత్మకతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు పిల్లలు చేసిన చక్కని ప్రాజెక్టులు, పిల్లలు చేసిన నృత్యాలులు చూసి హర్షధ్వానాలతో అభినందించారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాల జరగాలని తలిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అకాడమిక్ అడ్వైజర్ రూబెన్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రవికుమార్ రెడ్డి, లీడ్ అకాడమిక్ ఎక్సలెంట్ మేనేజర్ వరలక్ష్మి, ముని, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ వ్రతం



**మల్దకల్ డిసెంబర్13(జనంసాక్షి):** స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం హనుమాన్ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయంలో స్వయంభుగా వెలసిన పచ్చిమాభిముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు మధుసూదనాచారి, రమేష్,రవి,దీరేంద్రదాస్ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో హనుమాన్ వ్రతాన్ని ఘనంగా తోరపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, బాబురావు, పట్వారీ అరవింద్ రావు, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో "మల్లి మల్లన్న జాతర"..!





**న్యాల్ కల్, డిసెంబర్ 13, (జనంసాక్షి):** తెలంగాణ కర్ణాటక సరిహద్దు, మండలంలోని మల్గి గ్రామంలో శ్రీ మల్లన్న జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనం గా కొనసాగుతున్నాయి. శుక్రవారం 7వ రోజు శ్రీ మల్లన్న స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈనెల 7న ప్రారంభమైన జాతర ఉత్సవాలు ఈ నెల15 వరకు కొనసాగనున్నాయి. స్థానిక భక్తులతో పాటు సమీపంలోని ఆయా గ్రామానికి చెందిన భక్తులు తరలివచ్చి శ్రీ మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన కొల్చారం
- భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 13 (జనంసాక్షి):** స్వామియే శరణమయ్యప్ప.. హరి హర వాసనే శరణమయ్యప్ప అంటూ వందలాది మంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో ప్రాంగణ మం తా మార్మోగింది. మాజీ సర్పంచ్ ఆశన్నగారి శ్రీశైలం లక్ష్మి దంపతుల కుమారుడు రాహుల్ స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం అయన స్వగృహం లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. తుప్రాన్ అయ్యప్ప దేవాలయ, గురుస్వాములు వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో గణపతి, సుబ్రహ్మణ్యస్వామి పూజ, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం, సహస్రనామ పూజ,మహా అలంకరణ, పడి వెలిగించారు. అల్లీపూర్, మంగళపర్తి, సన్ని దానం గురు స్వామి వెంకట్ గౌడ్, ప్రభాకర్, కుమార్, రవీందర్, శ్రీను, రమేష్, భాలాగౌడ్ ల నేతృ త్వంలో భూతనాత స్తుతి, తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. గురుస్వాములు, అయ్యప్ప స్వాములను ఆశన్నగారి శ్రీశైలం లక్ష్మి దంపతులు సత్కరించారు. చక్రపాణ అయ్యప్ప స్వామి భజన పాటలతో మారు మ్రోగింది. అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయ మానంగా తీర్చిదిద్దారు. అల్లీపూర్ సన్నీదానం నుండి వచ్చిన అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండ ప‌ం ఏర్పాటు చేసి సర్వాంగా సుందరంగా రంగు రంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్య స్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. పద్దెనిమిది మెట్లపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పద్దెనిమిది మెట్లపై పై దీపాలు వెలిగించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కిష్టయ్య, శ్రీశైలం, అంజయ్య, సత్యనారాయణ, వేణు, నర్సిములు, రాజిరెడ్డి, పాండ్ర వెంకటేశం, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, కోటయ్య, ప్రదీప్, కిరణ్, వెంకట్రాములు, సత్యనారాయణ ,వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతి నిధులు, వివిధ పార్టీల నాయకులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ అవగాహన సదస్సు



**మల్దకల్ డిసెంబర్ 13(జనంసాక్షి) :** మండలములోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశానుసారం మండల వనరుల కేంద్రములో శుక్రవారం నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజియో థెరపీ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ వైద్యులు రమేష్,గోవిందుతో సమావేశములో ఏర్పాటు చేసి సమాజములో పెయిన్ కిల్లర్స్ వాడుట వలన కలుగు అనర్థములు సెల్ ఫోన్ రేడియేషన్,సెల్ ఫోన్ ఉపయోగించు విధానము వాటి వల్ల కలుగు శారీరక ఇబ్బందులను ఫీజియో థెరపీ స్వయముగా చేయడము ద్వారా ఏవిధముగా ఉపశమనము పొందవచ్చునో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి సురేష్, మండలనోడల్ అధికారినరేష్, పాల్వాయి ప్రధానోపాధ్యాయులు నరసింహస్వామి,అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు శ్రీరాములు కుటుంబాన్ని
# అన్నివిధాలా ఆదుకుంటాం

### టియుడబ్ల్యూజె ఐజేయు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్



**కల్వకుర్తి డిసెంబర్ 13(జనం సాక్షి ) :** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం రాచూరు గ్రామానికి చెందిన పత్రిక పాత్రికేయుడు శ్రీరాములు అస్వస్థకు గురై మృతి చెందిన విషయం తెలుసుకొని శుక్రవారం టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రాములు రాష్ట్ర నాయకులు మిర్యాల కన్నయ్య సహ స్థానిక జర్నలిస్టులు ఆ గ్రామాన్ని సందర్శించి పార్థివ దేహం పై పుష్పగుచ్చం ఉంచి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ స్థానిక మీడియాతో మాట్లాడారు. గత కొంతకాలంగా అనేక పత్రికల్లో పనిచేసి అస్వస్థకు గురై మృతి చెందిన శ్రీరాములు కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. శ్రీరాములు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల హెల్త్ కార్డులను పునర్ధరించాలని అస్వస్థకు గురైన జర్నలిస్టులకు తక్షణమే వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. టీయూడబ్ల్యు జె ఐ జే యు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు పట్టాభి కృష్ణయ్య, బాలయ్య, శ్రీను, రవి, శివ శంకర్, పరమేష్, వెంకటేష్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ఎస్ఐ జగన్ మోహన్‌ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**చిన్నంబావి డిసెంబర్ 13 (జనంసాక్షి) :** చిన్నంబావి మండల నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలను చేపట్టిన ఎం జగన్ మోహన్‌ను శుక్రవారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్, పరుశురాముడు, రాంబాబు, బాలకృష్ణ, శివ పాల్గొన్నారు.

# మెస్‌చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 13( జనం సాక్షి ):** మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహణపై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో ఏదేని పొరపాటు జరిగితే ఆయా శాఖల అధికారులకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన త్రాగు నీరు అందించాలని అన్నారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లు పండగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల



తల్లితండ్రులు వస్తున్నారని ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్, కేజిబివి ప్రత్యేక అధికారులు, వార్డెన్లు, ప్రిన్సిపాల్స్ పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ, మోడల్ రెసిడెన్షియల్ మరియు కెజిబివి వసతి గృహాలు 80 ఉన్నాయని అన్నింటిలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెసిడెన్షియల్ గురుకులాలు, హాస్టల్ లలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 14న చేపట్టినందున జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పగడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు జిల్లాలోని వసతి గృహాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి భోజనం చేయనున్నారని, ఏర్పాట్లు పండుగ వాతావరణంలో ఉండాలని ఆయన అధికారులను సూచించారు. విద్యార్థులకు కొత్త డైట్ చార్జీల ప్రకారం చికెన్ కర్రీ , బగారా రైస్, మిల్ మేకర్ కుర్మా, సాంబార్, పెరుగు ఇవ్వాలని అన్నారు.

# పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ చెన్నూరి రూపేష్ తనిఖీ

**జహీరాబాద్, డిసెంబర్ 23( జనంసాక్షి) :** వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం నాడు పట్టణ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సందర్శించి పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్ లోని కేసులను చెక్ చేస్తూ.., తగు సలహాలు సూచనలు చేశారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి ఎస్పీ మాట్లాడారు. పట్టణ పోలీస్ స్టేషన్ కు సంభందించిన రికార్డులను స్థానిక డి ఎస్ పి, సి ఐ, ఎస్ ఐ లు బాగా నిర్వహించారని వారిని ప్రశంసించారు. అదేవిదంగా ఈ ప్రాంతంలో గాంజా వంటి నిషేధిత సరుకుల అక్రమ రవాణాను నివారించడం జరిగిందని, అటువంటి వారిపై కేసులు పెట్టి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. తొందరలోనే అటువంటి వారికి పి.డి. యాక్టు కూడ పెట్టడం జరుగుతుందని తెలిపారు. జహీరాబాద్ పట్టణం లో జనాభా పెరుగడం, కొత్త కొత్త కాలోనిలు ఏర్పడడం,





ట్రాఫిక్ పెరగడం, అక్రమ నివారణను నివరించడానిని దృష్టిలో ఉంచుకొని పట్టణ పోలీస్ స్టేషన్ కు నూతనంగా రిక్రూట్ అయిన పోలీస్ సిబ్బందిలను పెద్ద మొత్తంలో జహీరాబాద్ కు కేటాయించామన్నారు. దాంతోపాటు ట్రాఫిక్ ను నియంత్రించడానికి ట్రాఫిక్ టాస్క్ పోర్స్ రెండు మొబైల్ బైక్ లను ఇవ్వడం జరిగిందని తెలిపారు. జహీరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని జహీరాబాద్ పట్టణ, జహీరాబాద్ రూరల్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ అధికారుల పని తీరు బాగుందని, సక్రమంగా రికార్డులు నిర్వహిస్తున్నారని వారిని ప్రశాంసించారు. ఈ మీడియా సమావేశంలో డీఎస్పీ రాం మెహన్ రెడ్డి, పట్టణ సీఐ శివ లింగం, రూరల్ సీఐ జక్కుల హన్మంతు, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా చదవాలి

### ప్రధానోపాధ్యాయులు ఎం వినోద్ కుమార్

**మాగనూరు డిసెంబర్ 13 ( జనం సాక్షి) :** ప్రైవేటు కు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తయారు చేస్తామని మా గనూర్ మండలం బైరంపల్లి మండల పరిషత్ ప్రధానో పాధ్యాయులు ఎం.వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు వినోద్ కుమార్ ఐ డి. కార్డ్ లు, టై, బెల్ట్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ప్రైవేట్ విద్యార్థులతో సమానంగా నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం అందించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు, విద్యార్థులు చదువులో ఎదిగేందుకు తన శాయశక్తులా ప్రయత్నం చేస్తానని తెలిపారు. విద్యార్థుల యొక్క అభివృద్దే తన ధ్యేయమని, విద్యార్థులు చక్కగా చదువుకొని ఉపాధ్యా యులకు , తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యుడు శ్రీను నాయక్ , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మేఘన పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

**శ్రీరంగాపూర్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల పరిధిలో గత ఏడాది డిసెంబర్ 31న పోలీస్ శాఖ నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో గోవర్ధనగిరికి చెందిన గోపాల్‌ను కోర్టుముందు హాజరు పరచగా ఆయనకు వనపర్తి జడ్జి 6 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినా చట్టపర శిక్ష ఉంటుందని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని ఎస్సై రామకృష్ణ కోరారు.

## ఎమ్మెల్యేని కలిసిన తిమ్మన్నపల్లి కాంగ్రెస్ నాయకులు



**ఉర్కొండ డిసెంబర్ 13 (జనంసాక్షి) :** మండల పరిధిలోని తిమ్మాన్నపల్లి గ్రామస్తులు శుక్రవారం రోజు గ్రామ సమస్యలపై జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, గ్రామంలోని పలు సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీల పెంపు

**146 వసతి గృహాల్లో నూతన డైట్ కార్యక్రమాలు**

**నేటి నుంచి నూతన డైట్ పండుగ : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 13 (జనం సాక్షి,):** జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో ఈనెల 14వ తేదీన నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సంగారెడ్డి జిల్లా లోని గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ఈ నెల 14వ తేదీన జిల్లాలోని 146 వసతి గృహాల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200% పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు.



విద్యార్థుల తల్లులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారి సమక్షంలో వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. ప్రిన్సిపాల్స్ పిల్లల తల్లి తండ్రులకు సమాచారం ఇచ్చి ఆహ్వానించాలని ఆదేశించారు. ప్రముఖులు వస్తారని లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. భోజనం క్వాలిటీ, క్వాంటిటీ పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు వారి పిల్లల ఆహార అలవాట్లపై అవగాహన కల్పించడం, పౌష్టికాహారంపై శ్రద్ధ పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ పండుగను పాఠశాలలలోనే కాకుండా విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా సంతోషంగా పాల్గొనేలా నిర్వహించాలని సూచించారు. ఏమి మెనూ ఇస్తున్నామో తల్లితండ్రులకు తెలియాలని, ఆ క్రమంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడి ఓ లు, సంబంధిత శాఖల అధికారులు వున్నారు.

## నేటి నుండి పెంచిన డైట్ చార్జీల కనుగుణంగా నూతన మెనూ అమలు ప్రారంభం

**అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం**

**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్ బ్యూరో (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పెంచిన డైట్ చార్జీల కనుగుణంగా (ఈనెల14వ తేదీ) శనివారం నుండి జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో నూతన మెనూ అమలు అట్టహాసంగా ప్రారంభిచేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. జిల్లాలో 87 ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, మహిళా శిశు సంక్షేమ శాఖ బాల సదనం, అంధుల గురుకుల పాఠశాలల్లో, వికలాంగుల గురుకుల పాఠశాలలలో పెంచిన చార్జీల కనుగుణంగా నూతన మెనూ అమలు కార్యక్రమం ఘనంగా ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు, ఎస్పి., జిల్లా అధికారులు ఆయా సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన మెనూ అమలు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, రామిరెడ్డి గూడ, మహబూబ్ నగర్ మండలంలో ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభిస్తారని వెల్లడించారు. దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూధన్ రెడ్డి మహాత్మా జ్యోతి బా పూలే బి.సి.గురుకుల బాలికల పాఠశాల, ఆమిస్తా పూర్, భూత్పూర్ మండలంలో, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల కావేరమ్మ పేట్, జడ్చర్ల మండలంలో, ఎస్పీ డి. జానకి తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల 3 మహబూబ్ నగర్ లో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల 1 మహబూబ్ నగర్ లో, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల 1, నాగసాల జడ్చర్ల లో ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆమె తెలిపారు. మిగతా హాస్టల్ లు, గురుకుల పాఠశాలల్లో జిల్లా అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.



## నేటి ఛలో కోకాపేటకు కురుమలు తరలిరండి

**కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు**

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 13 :** దొడ్డి కొమురయ్య కురుమ సంఘ రాష్ట్ర భవనం ప్రారంభోత్సవం చలో కోకాపేట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కురుమల సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన రైతాంగ పోరాటంలో అమరుడైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరుతో కోకాపేట్ లో నూతన భవనం ప్రారంభానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధి రామయ్య, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ ల చేతుల మీదుగా ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు యెగ్గే మల్లేశం, బూరుగడ్డ పుష్ప నగేష్, క్యామ మల్లేష్ ల అధ్యక్షతన జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో చేర్యాల మండల నాయకులు ఈరు మల్లయ్య, ఎగుర్ల ఉపేందర్, సత్యం పాల్గొన్నారు.



7

రూప్లాతండా ఇటుక బట్టీల వద్ద వైద్య శిభిరం

డాక్టర్ సాయి సౌమ్య

శివ్వంపేట డిసెంబర్ 13 జనంసాక్షి : టీబీ100 రోజుల క్యాంపెయిన్ ప్రణాళికలో భాగంగా శివ్వంపేట మండలం రూప్లాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఇటుక బట్టీల వద్ద శుక్రవారం శివ్వంపేట ప్రాథమిక వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టీబీ వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరానికి గిరిజన తండాల ప్రజలు పెద్దసంఖ్యలో ప్రజలు హాజరై, వారు వైద్య నిర్వహించుకున్నారు. ఇందులో మొత్తం 112 మందికి వైద్య పరీక్షలు జరపగా 25 మందికి ఎక్రే తీయడం జరిగింది. 8 మందికి తేమడ పరీక్ష నిర్వహించగా, ఒకరికి పాజిటివ్ నిర్ధారణ జరిగిందని స్థానిక వైద్యాధికారి డాక్టర్ సాయి సౌమ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిభిరాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎపీడోమోలోజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ సృజన, స్థానిక ఎంపీహెచ్ ఈవో మహేష్, ఎస్టిఎస్ నర్సాపూర్ మొబైల్ ఎక్రే యూనిట్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీగా ఆర్ కృష్ణయ్య

**ప్రముఖుల నుంచి అభినందనల వెల్లువ**



**హైదరాబాద్, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** బీజేపీ రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికై రిటర్నింగ్ ఆఫీసర్ నుండి నియామకపత్రం ఈరోజు బీసీ ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్య అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు అభినందనలు వెల్లువెత్తుతాయి. కాగా, నియామకపత్రం తీసుకున్న సమయంలో ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం జాతీయ యువజన అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ తదితరులున్నారు. అనంతరం కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి రాజ్యసభ సభ్యులుగా తనకు అవకాశం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి అధ్యక్షులు జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా తాను బీసీలకు చేస్తున్న సేవలను గుర్తించి తనకు రాజ్యసభ సభ్యులుగా అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్టు వెల్లడించారు. పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఉద్యమం నేడు కీలక దశకు చేరుకున్నదని వివరించారు. దేశ ప్రధాని మోడీ పార్లమెంట్లో బీసీ బిల్లుకు అనుకూలంగా ఉన్నారని వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో బీసీలకు అందుతున్న సంక్షేమ పథకాలు యావత్ భారతదేశం మొత్తం అందేలాగా నరేంద్ర మోడీ గారితో చర్చించి రూట్ మ్యాప్ ఖరారు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## శ్రీ సత్య సాయి బాబా సేవ సంస్థ ద్వారా డుల్ డెక్స్ పంపిణీ



**నాగల్గిద్ద డిసెంబర్ 13( జనంసాక్షి) :** శ్రీ సత్య సాయి బాబా 100 వ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం బాణాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దుర్గేశ్ ఆధ్వర్యంలో విద్యార్థులకుడుల్ డెక్స్ లు పంపిణీ చేశారు.ఇందులో భాగంగా ప్రాథమిక పాఠశాల బాణాపూర్, జగనాథ్ పూర్, కమలాపూరతాండ, తిమ్మాపూర్ తాండ, దోవూరు తండాలలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవ సంస్థల జిల్లా అధ్యక్షులు ఎస్ శంకరప్ప, సత్య సాయి సేవ సమితి నారాయణఖేడ్ కన్వీనర్ పి హనుమ రెడ్డి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహా ఏర్పాటుకు కృషి చేస్తా

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం ప్రక్కన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయుట గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని ఉద్యమకారులకు ఆయన హామీ ఇచ్చారు.